సంపుటి :02 సంచిక :77 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

సోమవారం 05, మే 2025


ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 26
గరిష్ఠం : 38

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్ర చేస్తోంది..!



- ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు కట్టిన కేసీఆర్
- కాకతీయుల ఆలోచనకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్
- తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్న సీఎం
- మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసుధనాచారి

05

- జీడబ్ల్యూఎంసీ పరిధిలో ఏటా పెరుగుతున్న జనాభా
- అయినప్పటికీ.. పౌర సేవలకు కేవలం రెండు సర్కిళ్లు
- పౌరసేవలకు ఇబ్బందిపడుతున్న శివారు ప్రాంత ప్రజలు
- కొత్తగా రెండు సర్కిళ్ల ఏర్పాటుకు నాలుగేళ్ల క్రితం జీవో జారీ
- ప్రభుత్వం మారి.. కొత్త సర్కార్ అధికారంలోకి..
- 17 నెలలైనా సమస్యపై ఫోకస్ లేదు..!

పాలన సౌలభ్యం కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలో ఇప్పటికే ఉన్న కాశిబుగ్గ, కాజీపేట సర్కిళ్లు కాకుండా అండర్ రైల్వేగేటు, హనుమకొండ పరిధిలో మరో రెండు సర్కిళ్లు ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించి నాలుగేళ్ల క్రితం జీవో సైతం విడుదలైంది. జీవో అయితే విడుదలైంది గానీ.. ఇప్పటివరకు జీవో అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చి 17 నెలలు గడుస్తున్నా జీవోపై అతీగతి లేదు. కొత్త సర్కిళ్లు అందుబాటులోకి వచ్చే వరకు నగర శివారు, విలీన గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పేటట్లు లేవు..!

– అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

02



# కొత్త సర్కిళ్లు జీవోకే పరిమితం



పగలు డంపింగ్ రాత్రి షిఫ్టింగ్

- ఇసుక అక్రమ రవాణాపై స్థానిక ఎమ్మెల్యే సీరియస్
- అరికట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు

03

# ఇసుకాసురులకు షాక్

- రంగంలోకి పోలీస్, రెవెన్యూ అధికారులు
- ట్రాక్టర్ల యజమానులకు పోలీసుల కౌన్సెలింగ్
- ఇసుక స్థావరాలపై రెవెన్యూ సిబ్బంది నిఘా
- 'అక్షరదర్బార్' ఎఫెక్ట్

భూపాలపల్లి శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఇసుకాసురులకు షాక్ తగిలింది. నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణాపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సీరియస్ అయ్యారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు తాజాగా రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా పోలీసులు ట్రాక్టర్ల యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. అయినా వినిపించుకోకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్ల యజమానులపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఇక రెవెన్యూ సిబ్బంది ఇసుక అక్రమ రవాణా జరిగే స్థావరాల వద్ద నిఘా పెడుతున్నారు.

– అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్

# మేడారానికి నేషనల్ హైవేల అనుసంధానం

- భద్రాచలం, బాసరకు కూడా..
- రహదారుల నిర్మాణంపై కేంద్రం ప్రత్యేక శ్రద్ధ
- కేంద్ర జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ
- ఆదిలాబాద్ జిల్లాలో నేషనల్ హైవే పనులు ప్రారంభం

04





# రుసుముల పట్టిక ప్రదర్శించాలి

- డీఎంహెచ్ వో డాక్టర్ రవి రాథోడ్
- పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో తనిఖీలు

అక్షరదర్బార్, మహబూబాబాద్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని పానుగోటి హాస్పిటల్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ అందించే సేవలకు సంబంధించిన రుసుముల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీకి సంబందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్ లను విధిగా తీసుకోవాలని పేర్కొన్నారు, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని అన్నారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో, వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు, ఫామ్ -ఎఫ్ ఏరోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-ఎఫ్ లు అన్నీ ప్రతినెల 5వ తేదీ లోపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సీసీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# శర వేగంగా బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు

- కుంటను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- ఎప్పటికప్పుడు పనులపైన కలెక్టర్ పర్యవేక్షణ

అక్షరదర్బార్, జనగామ: పట్టణ ప్రజలకు తొందరలో బతుకమ్మ కుంట ఆహ్లాద కరంగా మారనుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ నిధుల నుండి రూ.కోటి 50 లక్షలతో మొదలుపెట్టిన అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయన్నారు. బతుకమ్మ కుంట పూడికతీత పనులు దాదాపు అయిపోవచ్చాయని... దీంతో భూగర్భ జల వనరులు పెరగడమే కాక, చెరువు కూడా చాలా పరిశుభ్రంగా కనపడుతుందన్నారు. బతుకమ్మ కుంట సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట, గజిబోలు, లైటింగ్, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులతో అభివృద్ధి పనుల పైన కలెక్టర్ సమీక్షించడంతో పాటు.. పలు దఫాలుగా బతుకమ్మ చెరువును సందర్శించి అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా కలెక్టర్ పర్యవేక్షణ చేయడం వల్ల దాదాపు నెల రోజుల్లో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు పూర్తి అయ్యి... స్థానికులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం లభించనుంది. ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసుకునేందుకు వీలు కలగడంతో పాటు, సాయంత్రం వేళ లైటింగ్, చిన్న పిల్లలకు చక్కటి ఆటస్థలం అందుబాటులోకి రానుంది



కుంటను పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




## కొత్త సర్కిళ్లు

# జీవోకే పరిమితం

- జీడబ్ల్యూఎంసీ పరిధిలో ఏటా పెరుగుతున్న జనాభా
- అయినప్పటికీ.. పౌర సేవలకు కేవలం రెండు సర్కిళ్లు
- పౌరసేవలకు ఇబ్బందిపడుతున్న శివారు ప్రాంత ప్రజలు
- కొత్తగా రెండు సర్కిళ్ల ఏర్పాటుకు నాలుగేళ్ల క్రితం జీవో జారీ
- ప్రభుత్వం మారి.. కొత్త సర్కార్ అధికారంలోకి..
- 17 నెలలైనా సమస్యపై ఫోకస్ లేదు..! :

**పాలన సౌలభ్యం కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలో ఇప్పటికే ఉన్న కాశిబుగ్గ, కాజీపేట సర్కిళ్లు కాకుండా అండర్ రైల్వేగేటు, హనుమకొండ పరిధిలో మరో రెండు సర్కిళ్లు ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించి నాలుగేళ్ల క్రితం జీవో సైతం విడుదలైంది. జీవో అయితే విడుదలైంది గానీ.. ఇప్పటివరకు జీవో అమలుకు మాత్రం నోచుకోవడంలేదు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చి 17 నెలలు గడుస్తున్నా జీవోపై అతీగతి లేదు. కొత్త సర్కిళ్లు అందుబాటులోకి వచ్చే వరకు నగర శివారు, విలీన గ్రామాల ప్రజల కు ఇబ్బందులు తప్పేటట్లు లేవు..!**

**అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి:**

జీడబ్ల్యూఎంసీ పరిధిలో మొత్తం 66 డివిజన్లు ఉండగా, 13 లక్షల మంది జనాభా ఉంది. నగరం రోజురోజుకూ తన పరిధులు విస్తరించుకుంటూ వెళ్తున్నది. ఏటికేడు జనాభా పెరుగుతూనే ఉంది. కానీ.. జీడబ్ల్యూఎంసీ వ్యవస్థ మాత్రం విస్తరణకు నోచుకోవడం లేదు. నగర పరిధిలోకి ఇటీవల మామునూరు, బొల్లికుంట, తిమ్మాపూర్తో పాటు మరికొన్ని గ్రామాలు విలీనమయ్యాయి. జీడబ్ల్యూఎంసీలో ఏ పని ఉన్నా ఆయా ప్రాంతాలకు చెందిన వారు వ్యయప్రయాసలకోర్చి కాశీబుగ్గ సర్కిల్ కు వెళ్లాల్సిందే. అలాగే హనుమకొండ, హసన్పర్తి, భీమారంతో పాటు మరికొన్ని గ్రామాల ప్రజలు కాజీపేట సర్కిళ్కు వెళ్లాల్సి వస్తున్నది.

### ఏయే సేవలకు వెళ్తారంటే..?

పట్టణ ప్రణాళిక, పన్నులు, ఇంజినీరింగ్ విభాగాల్లో పనులకు నగరవాసులు సర్కిల్ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తున్నది. అలాగే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, తాగునీటి సరఫరాపై ఫిర్యాదులు, ఇంటి నిర్మాణానికి అనుమతుల కోసం వెళ్తారు. ఇవన్నీ నగరవాసులతో ముడిపడి ఉన్న అం శాలు. ఇంత కీలకమైన వ్యవస్థ విస్తరణ కు నోచుకోకపోవడంపై నగరవాసులు పెదవి విరుస్తున్నారు.

### కొత్త సర్కిళ్లు అందుబాటులోకి వస్తే మేలు..

జీడబ్ల్యూఎంసీ పరిధిలో కొత్త సర్కిల్ కార్యాలయాలు అందుబాటులోకి వస్తే నగరవాసులకు పౌర సేవలు సులభంగా అందుతాయి. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని హనుమకొండ, అండర్ రైల్వేగేటు ప్రాంతంలో ఇప్పటికైనా కొత్త సర్కిల్ కార్యాలయాలు అందుబాటులోకి వస్తే బాగుంటుంది. పౌర సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయి. ప్రతిపనికి దూరాన ఉన్న సర్కిల్ కార్యాలయాలకు వెళ్లే అగత్యం తప్పుతుంది. ప్రస్తుతం వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల, స్టేషన్ ఘణపురం నియోజకవర్గాల నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న శాసనసభ్యులు కొత్త సర్కిల్ కార్యాలయాల ఏర్పాటుపై చొరవ తీసుకుంటే బాగుంటుందని నగరవాసులు కోరుతున్నారు. ముఖ్యంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ ముందుకు వచ్చి సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

- పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, వర్ధన్నపేట: భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలాన్ని ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం వర్ధన్నపేట మండలంలోని బండవుతాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద సదస్సులో పాల్గొన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద వసతులను జిల్లా కలెక్టర్ సత్య శారద పరిశీలించారు. రైతులు సమర్పించిన దరఖాస్తులను కూడా పరిశీలించిన ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు. డీఆర్ఓ విజయలక్ష్మి, రెవెన్యూ అధికారులు తదితరులు సదస్సుల్లో పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

# ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 143 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వల్లెంకుంట ఇసుక క్వారీ లో

# నయా దందా

- గతేడాది ఇసుక విక్రయిస్తున్నట్లు బుకాయింపు
- క్వారీలోకి అక్రమంగా మట్టి రోడ్డు
- లారీ డ్రైవర్ల నుంచి అదనంగా రూ.2 వేలు వసూలు

అక్షర దర్బార్ మల్హర్: మండలంలోని వల్లెంకుంట (అడవి సోమనపల్లి) ఇసుక క్వారీలో నయా దందా కొనసాగుతోంది. గత ఏడాది ఇసుక క్వారీలో ఇసుక మిగిలిందంటూ అమ్మకాలు చేపడుతున్నారు. ఇందులో పెద్దపెల్లి జిల్లా అడవి సోమన్ పెల్లి క్వారీ ఇసుకను వల్లెంకుంట పేరు మీద అమ్మకాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ దందా గత 15 రోజుల నుండి కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇది చాలదా అంటూ లారీల వద్ద నుండి లోడింగ్ కోసం అదనంగా రూ.2000 వసూలు చేస్తున్నట్లు డ్రైవర్లు తెలుపుతున్నారు. ఈ క్వారీలో ఈ ఏడాది జనవరిలోనే డంపింగ్ ప్రారంభించినట్లు అధికార రికార్డులో తెలుపుతూ ఉండగా ఇసుక తీసేందుకు ఇప్పుడే క్వారీలో రోడ్డు వేయడం గమనార్హం. ఈ క్వారీ భూపాలపల్లి జిల్లాలో ఉండగా నిర్వహణ పెద్దపల్లి నుండి కొనసాగుతూ ఉండడంతోనే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఈ క్వారీలో విచారణ చేపడితే మరిన్ని విషయాలు బయటకు రానున్నాయి. అలాగే ఈ క్వారీలో రోడ్డు వేసేందుకు పక్కనే ఉన్న అటవీ భూమి నుండి ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.




అక్షర దర్బార్
Voice of the people
www.aksharadarbar.com
సోమవారం
05.05.2025





# ఇసుకాసురులకు షాక్..

- ఇసుక అక్రమ రవాణాపై స్థానిక ఎమ్మెల్యే సీరియస్
- అరికట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు
- రంగంలోకి పోలీస్, రెవెన్యూ అధికారులు
- ట్రాక్టర్ల యజమానులకు పోలీసుల కౌన్సెలింగ్
- ఇసుక స్థావరాలపై రెవెన్యూ సిబ్బంది నిఘా
- అక్షరదర్బార్ ఎఫెక్ట్

అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్ : భూపాలపల్లి శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఇసుకాసురులకు షాక్ తగిలింది. నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణాపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సీరియస్ అయ్యారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు తాజాగా రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా పోలీసులు ట్రాక్టర్ల యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. అయినా వినిపించుకోకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్ల యజమానులపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఇక రెవెన్యూ సిబ్బంది ఇసుక అక్రమ రవాణా జరిగే స్థావరాల వద్ద నిఘా పెడుతున్నారు.

### - ఎమ్మెల్యే గండ్ర దృష్టికి..

మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్, మొగుళ్లపల్లి, వేములపల్లి వాగుల నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుండటంపై కొద్ది రోజుల క్రితం 'అక్షరదర్బార్'లో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఇసుక అక్రమ రవాణాపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు తెలిసింది. తాజాగా ఆయా గ్రామం నుంచి రైతులు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును కలిసి వాగుల్లో ఇసుకను అక్రమంగా తోడి రవాణా చేస్తుండటం వల్ల సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, వాగుల్లో ఇసుక తోడుతుండటం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాదు కాంగ్రెస్ నేతలు కూడా కొందరు ఇసుక అక్రమ రవాణా వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే గండ్ర దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఇసుక అక్రమ రవాణా వల్ల నష్టం కలుగుతుందని చెప్పినట్లూ తెలిసింది.

### - అరికట్టాలని ఆదేశాలు

తాజాగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇసుక అక్రమ రవాణాపై సీరియస్ అయ్యారు. నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనుమతి పత్రాలు ఉన్న ఇసుక వెహికల్స్ ను మాత్రమే వదిలి పెట్టాలని స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఆయన మాట్లాడినట్లు తెలిసింది. దీంతో రెండు మూడు రోజుల నుంచి పోలీసు, రెవెన్యూ తదితర శాఖల అధికారులు తమ సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. పోలీసులు చిట్యాల సర్కిల్ పరిధిలో 14 ట్రాక్టర్లను పట్టుకుని యజమానులకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ల యజమానులకు సమాచారం పంపినట్లు వినికిడి. అంతేకాదు ఇసుక అక్రమ రవాణా జరిగే స్థావరాలైన మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్, మొగుళ్ళ పల్లి, వేములపల్లి తదితర వాగుల వద్ద రెవెన్యూ సిబ్బంది నిఘా పెట్టినట్లు సమాచారం. అయితే ఎమ్మెల్యే నిర్ణయం ఇసుక అక్రమ రవాణాతో లబ్ధి పొందుతున్న కొందరికి మింగుడు పడటం లేదని తెలిసింది.



## పుష్కరాల పనుల్లో

# వేగం పెంచండి

కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, కాటారం: కాళేశ్వరం లో జరిగే సరస్వతి పుష్కరాల పనుల్లో వేగం పెంచేలా గుత్తేదారులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం కాళేశ్వరంలో వీఐపీ ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, శాశ్వత తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మాణం, టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్లు ఏర్పాటు పనులను అధికారులతో కలిసి ఆయన పనులను పరిశీలించారు. ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పనకు చేపట్టిన పనులు ఈ నెల 10 వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, దేవాదాయ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆర్టీసీ డిఎం ఇందు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, దేవాలయ ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'జయముఖి' యాజమాన్యంపై

# చర్యలు తీసుకోవాలి

- మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్
- 150 తాటి చెట్లు ధ్వంసం చేసిన కళాశాలపై పోలీసులకు ఫిర్యాదు

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట మండలంలోని ముద్దుంపురం గ్రామం శివారు జయముఖి ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణలో ఉన్న తాటివనాన్ని అక్రమంగా కాల్చి ధ్వంసం చేసిన జయముఖి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్, ముద్దుపురం గౌడ పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. జయముఖీ కళాశాల ఆవరణలో ఉన్న తాటివనంలోని తాటిచెట్లను ఎన్నో సంవత్సరాలుగా కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గౌడ సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి ఇష్టంవచ్చినట్లు దౌర్జన్యంగా సుమారు 150పైగా పెద్ద పెద్ద తాటిచెట్లను ధ్వంసం చేశారని అవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.




కాలిపోయిన తాటిచెట్ల వద్ద నిరసన తెలుపుతున్న గీత కార్మికులు

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

**ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్, తెలంగాణ కొమురయ్య**

అక్షర దర్బార్,ఆత్మకూర్ : మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జర పాలని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్యలు డిమాండ్ చేశారు. సోమవారం బీసీ రాజ్యాధికార సమితి నాయకుడు మిరియాల కుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆపరేషన్ కగార్ పేరుతో



కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా,ప్రజాస్వామ్య వ్యతిరేకంగా అమాయకపు గిరిజనులను చంపుతున్నా రని ఆరోపించారు. మావో యిస్టులతో చర్చలు జరిపేది లేదని మాట్లాడుతున్న బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, ప్రజాస్వా మ్యంలో చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కార్యక్ర మంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మిర్యాల కుమార్, పులిచేరు పైడి,అమ్ముల అశోక్ యాదవ్,చెన్నబోయిన పవన్ యాదవ్,గద్దం స్వామి, గుండె బోయిన మొగిలి,వెల్దండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారానికి నేషనల్ హైవేల అనుసంధానం

- భద్రాచలం, బాసరకు కూడా..
- రహదారుల నిర్మాణంపై కేంద్రం ప్రత్యేకశ్రద్ధ
- కేంద్ర జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ
- ఆదిలాబాద్ జిల్లాలో నేషనల్ హైవే పనులు ప్రారంభం



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ములుగు జిల్లాలోని ఆధ్యాత్మిక స్థలమైన మేడారాన్ని నేషనల్ హైవేలతో అనుసంధానిస్తామని కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. అలాగే భద్రాచలం, బాసరకూ హైవేస్‌ను అనుసంధానిస్తా మని హామీ ఇచ్చారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సోమవారం ఆయన పలు జాతీయ రహదారులను ఆయన ప్రారంభించి, మరో రూ.3,900 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం నిర్వహించిన సభలో నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావించాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దే శిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. "రాష్ట్రాల మధ్య అనుసం ధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పూర్ నుంచి విజయ వాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ- మధ్య రోడ్డు కనె క్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదా రులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల -కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైద రాబాద్లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో నిర్మించిన ఫ్లైఓవర్‌ను ప్రారంభించుకోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుంది" అని నితిన్ గడ్కరీ తెలిపారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బర్త్ డే వేడుకలు

అక్షర దర్బార్ మొగుళ్లపల్లి: మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి 60వ పుట్టినరోజు వేడుకలను సోమవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావు నేతృత్వంలో మొగుళ్ళ పల్లి ప్రధాన కూడలి వద్ద కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య పిడిసిల్ల తాజా మాజీ సర్పంచ్ నైన కంటి ప్రభాకర్ రెడ్డి చిట్యాల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ మొగుళ్ళ పల్లి టౌన్ అధ్యక్షుడు గుడిమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు,





**చిట్యాలలో..**

అక్షర దర్బార్,చిట్యాల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో గండ్ర వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సివిల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గొర్రె సాగర్ యాదవ్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ ప్రధాన కార్యదర్శులు రాజేందర్ రవీందర్రావు మాజీ సర్పంచ్ బైరాం భద్రయ్య నారాయణరావు మాజీ ఎంపిటిసిలు తిరుపతి సదానందం కేటీఆర్ సేన మండల అధ్యక్షులు మురారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన గోవిందు పుష్ప తీవ్ర అనారోగ్యంతో అకాల మరణం చెందగా, ఆమె అంత్యక్రియల నిర్వహణకు గీసుగొండ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారా యణ రూ.ఐదువేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపా ధ్యాయుడు కర్ర కంటి రామ్మూర్తి ఇనుముల ప్రభాకర్ కోట ఐలయ్య అశోక్ రాజు బరిగల యాకుబ్ పాల్గొన్నారు

## బాల్య వివాహాలను రూపుమాపాలి

**ఐసీడీఎస్ సూపర్ వైజర్ జయప్రద**

అక్షర దర్బార్, చిట్యాల : బాల్య వివాహాలు ఎక్కడ జరిగినా ప్రజలు అడ్డుకొని తీరాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ జయప్రద పిలుపునిచ్చారు. చిట్యాల మండలం భీష్మ నగర్ అంగన్వాడీ కేంద్రంలో సుజాత అంగన్వాడి టీచర్ సోమవారం ఏర్పాటు చేసిన కిశోర బాలికల అవగాహన సదస్సుకు సూపర్ వైజర్ జయప్రద హాజరై బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మంచి మాటలు వింటూ బయట తిను బండారాలు భుజించకుండా సమతుల ఆహారం భుజిస్తూ మొబైల్ కి దూరంగా ఉంటూ ప్రతినెల బరువు ఎత్తు మూడు నెలలకు ఒకసారి రక్తపరీక్ష చేయించుకోంటు నేటి బాలికలే రేపటి పౌరులుగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో సుజాత టీచర్ మహిళలు హాజరైనారు.

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**:భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**

అక్షర దర్బార్ భూపాలపల్లి క్రైమ్: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదు లపై తక్షణమే స్పందించాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 16 పిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని పరి ష్కరించాలన్నారు. డ్రగ్స్,మత్తు పదార్థాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. బాధితుల సమస్యలు సత్వరంగా పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

## చల్లా పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బిఆర్ఎస్ నాయకులు ఎడ్లే బాబురావు కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాబురావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

## కూరగాయల మార్కెట్ షెడ్ ధ్వంసం

అక్షర దర్బార్ మొగుళ్లపల్లి: ఆదివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు పర్లపెల్లి గ్రామంలో కూరగాయల మార్కెట్ షెడ్ ధ్వంసమైంది. మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామంలో ఆదివారం గాలి వాన బీభత్సానికి మార్కెట్ షెడ్ పైకప్పు కూలిపో వడంతో కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారస్తులు ఇబ్బందు లకు గురయ్యారు. సుమారు రెండు లక్షల నష్టం వాటిల్లినట్లు మాజీ జెడ్పిటీసీ జోరుక సదయ్య తెలిపారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే స్పందించి రేకుల షెడ్డును పునః నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు.

## ప్రజావాణిలో ఉద్రిక్తత

అక్షర దర్బార్, పరకాల : పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో నడికూడ మాజీ సర్పంచ్ రవీందర్ రావు వాగ్వాదానికి దిగాడు. ఎన్నిసార్లు అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోవడంలేదంటూ కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. గత ప్రభుత్వ హయాంలో డబ్బులు లేక అప్పులు తెచ్చి గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేశామని, చేసిన అప్పులు తీర్చలేక కుటుంబం రోడ్డుపై పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించి మనకు న్యాయం చేయాలని కోరాడు. కలెక్టర్ ముందు ఆందోళన చేసిన మాజీ సర్పంచ్ ని పోలీసులు బయటకు తీసుకెళ్లారు.

# సమ్మెకు రెడీ

- 7 నుంచి బస్సులు ఆపేస్తామని టీజీ ఆర్టీసీ కార్మికుల కవాతు
- ఆర్టీసీ సంఘాల నేతలతో మంత్రి చర్చలు

అక్షరదర్బార్, హైదరాబాద్: ఆర్టీసీలో సమ్మె తప్పదనిపిస్తోంది. సోమవారం ఉదయం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చలు జరిగినా.. అవి ఫలించకపోవడంతో బస్సుల నిలిపివేత తప్పదని ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. ఈనెల 7వ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సులు నిలిపివేస్తామని జేఏసీ నేతలు తెలిపారు. ఈ మేరకు ఆర్టీసీ కళాభవన్ నుంచి ప్రారంభ మైన ఈ కవాతు బస్ భవన్ వరకు కొనసాగింది. తమ సమస్య లను పరిష్కరించాలని పలుమార్లు తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, విధిలేని పరిస్థితుల్లోనే సమ్మె నోటీసులు ఇచ్చా మని జేఏసీ చైర్మన్ వెంకన్న తెలిపారు. ఆర్టీసీ కార్మికుల కవాతు దృష్ట్యా ఆ ప్రాంతంలో పోలీసులను భారీగా మోహరించారు.

**- మంత్రి పొన్నంతో చర్చలు**

రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సోమవారం ఉదయం ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. తమ సమస్యలను ఆయనకు వివరించారు. ఎప్పుడైనా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావొచ్చన్న మంత్రి పొన్నం సమస్యలు వినడానికి సీఎం, తాను సిద్ధంగా ఉంటామన్నారు. అయితే నష్టాల నుంచి ఆర్టీసీ ఇప్పుడి ప్పుడే బయటపడుతున్నందున సమ్మె చేయొద్దని కోరారు.

# ఆయిల్ పాం సాగుపై అవగాహన సదస్సు




అక్షర దర్బార్, ఆత్మకూర్ : ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో రైతు దుడ్డు నవీన్ ఆయిల్ పామ్ క్షేత్రంలో ఉద్యాన శాఖ, రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి మధులిక మాట్లాడుతూ ఆయిల్ పాం సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి యాజమాన్యం, ఎరువులు, డ్రిప్ , చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కొత్తగా సాగు చేయాలని ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఆయిల్ పాంమ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, కొత్తరీ కంపెనీ డిసిఓ శ్రీనివాస్, పెద్దాపురం చౌల్లపల్లి అగ్రంఫడ్ అక్కంపేట రైతులు పాల్గొన్నారు.

# ఎప్‌సెట్ ప్రిలిమినరీ కీ విడుదల

- రెస్పాన్స్ షీట్, మాస్టర్ క్వశ్చన్ పేపర్ డౌన్‌లోడ్‌కు అవకాశం
- ఈ నెల 7వరకు అభ్యంతరాల స్వీకరణ

అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి: తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం ప్రిలిమినరీ కీ విడుదలైంది. అగ్రికల్చర్ - ఫార్మసీ విభాగం ప్రాథమిక కీని ఇటీవల విడుదల చేసిన అధికారులు.. సోమవారం ఇంజినీరింగ్‌కు సంబంధించిన ప్రాథమిక కీ విడుదల చేశారు. అలాగే రెస్పాన్స్ షీట్, మాస్టర్ క్వశ్చన్ పేపర్‌ను డౌన్‌లోడ్ చేసుకునేందుకు వెసులుబాటు కల్పించారు. కీపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5గంటల లోపు eapcet. tgche. ac.inలో నమోదు చేయవచ్చని సూచించారు. ఈ నెల 2 నుంచి 4వ తేదీ వరకు ఆన్‌లైన్ పద్ధతిలో ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరగ్గా.. 2,07,190 మంది విద్యార్థులు హాజరయ్యారు. మరోవైపు, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగం ఎప్‌సెట్ ఏప్రిల్ 29, 30 తేదీల్లో జరగ్గా.. మే 4న ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్, మాస్టర్ క్వశ్చన్ పేపర్ విడుదల చేశారు. కీ పట్ల అభ్యంతరాలు తెలిపేందుకు మే 6 మధ్యాహ్నం 12గంటల వరకు గడువు ఇచ్చారు. అలాగే అగ్రికల్చర్ విభాగం పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 81,198మంది విద్యార్థులు హాజరయ్యారు.







# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్ర చేస్తోంది..!

- ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు కట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- కాకతీయుల ఆలోచనకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్
- తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్న సీఎం
- మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసుధనాచారీ

అక్షర దర్బార్, కాటారం : సాగునీటి ప్రాజెక్ట్ చరిత్రలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ఓ అద్భుతమని అలాంటి కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మండలి ఫ్లోర్ లీడర్ మధుసూధన చారి ఆరోపించారు. మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కుట్రలు, కుతంత్రాల పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయగా మధుసూదన చారి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు సమైఖ్యాంధ్ర పాలనలో వలసవాదులు తెలంగాణాకు దక్కాల్సిన నీళ్ల వాటాను తరలించుకుపోయి అన్ని రకాలుగా అభివృద్ధి చెంది మనపైనే పెత్తనం చెలాయించారన్నారు.అపార జలరాశులు ఉన్నతెలంగాణ నీటి కోసం పడుతున్న గోస విషయంలో కాకతీయులను ఆదర్శంగా తీసుకున్న కేసీఆర్ ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, నీటిని ఒడిసిపట్టే కాకతీయుల ఆలోచనలకు అనుగుణంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారన్నారు. పదేండ్ల పాటు కాళేశ్వరం ప్రాజెక్టుతో నీటి ప్రయోజనాలు పొందామని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలనే కుట్రలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రాకు తాకట్టు పెట్టి ప్రయోజనం పొందేందుకు కుట్రలు చేస్తున్నారన్నారని ఆయన ఆరోపించారు.

### కాళేశ్వరం పై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి :మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పదహారు నెలల క్రితం వరకు కాళేశ్వరం అంటేనే కేసీఆర్ అని, కేసీఆర్ అంటేనే కాళేశ్వరం ప్రాజెక్టు అనే గొప్ప పేరు ఉన్న క్రమంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టుపై చేస్తున్న దుష్ప్రచారాలను బీఆర్ఎస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ప్రాజెక్టును సందర్శించిన ఎన్డీఎస్ఏ ఏడాది తర్వాత నివేదిక ఇచ్చిందని, ఈ నివేదికలో పిల్లర్‌లకు మరమ్మత్తులు చేసి నీళ్లను ఆపవచ్చని పేర్కొందని, ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని చెప్పలేదన్నారు. చిన్న సమస్యను బూతద్దంలో పెట్టి చూపించి ప్రజలను నమ్మించే కుట్రలు చేశారని, ఇప్పటికే కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు ఒకసారి మోసపోయారని అన్నారు. కార్యక్రమంలో సాగునీటి రంగ నిపుణులు ప్రకాష్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, కోరుకంటి చందర్, విద్యాసాగర్ రావు, దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, మాజీ జెడ్పిచైర్మన్‌లు జక్కు శ్రీహర్షిణి, వసంత, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కు రాకేష్,కేదారి గీత, రామిళ్ల కిరణ్, అలీం ఖాన్, జక్కు శ్రావణ్ లు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం




అక్షరదర్బార్, హనుమకొండ: ఆకస్మికంగా మరణించిన తోటి కానిస్టేబుల్ కుటుంబానికి తమ వంతు బాధ్యతగా సహచర ఉద్యోగులు పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న 2013 బ్యాచ్ కు చెందిన బండారి కిరణ్ కుమార్ గత ఏడాది నవంబర్ 16న ఆకస్మికంగా మరణించాడు. దీంతో మరణించిన తమ మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలనే ఆలోచన మరణించిన కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన వరంగల్ కమిషనరేట్, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుళ్ళతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సమకుర్చిన రూ.2.87 లక్షల్లో రూ.2.50 లక్షలు రికరింగ్ డిపాజిట్ పత్రాలు, ఇంటి అవసరాల నిమిత్తం రూ.37వేల నగదును వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు అందజేశాసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మరణించి కానిస్టేబుల్ కుటుంబానికి సహోద్యోగులు తమవంతు కర్తవ్యంగా ఆర్థిక సాయం అందించడం చాలా సంతోషకరమైన విషయమని, బాధల్లో ఉన్న వ్యక్తులకు సాయం అందించడం ఓ బాధ్యతగా భావించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఆర్ఐ సింహాచలం శ్రీనివాస్ తో పాటు కానిస్టేబుళ్లు శివ, రాజు పాల్గొన్నారు.

# కుళ్లిన మాంసం.. హానికర చికెన్

- ఫంగస్ తో కూడిన క్యాలీఫ్లవర్, క్యాబేజీ గుర్తింపు
- హనుమకొండలో రెస్టారెంట్లు, స్వీట్స్ తయారీ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు




అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్ స్పెక్టర్లు రోహిత్ రెడ్డి, స్వాతి, శ్రీషికలతో కూడిన బృందం హనుమకొండలో గల ఫుడ్ ఆన్ ఫైర్, ల్యాండ్ మార్క్ రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ రెస్టారెంట్లలో వంట గది పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, మురికితో దుర్వాసన కలిగిన రిఫ్రిజిరేటర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడం, సుమారు రూ.45వేల విలువ కలిగిన 32 కిలోల నిలువ చేసిన కుళ్లిన మాంసపు ఉత్పత్తులను, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్, కాలం చెల్లిన ఐస్ క్రీములు, పాల ప్యాకెట్లు, మసాలాపొడులు, లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన కార్న్, కొబ్బరి పొడి, ఇతర ఆహార ముడి సరుకులు, ఫంగస్ తో కూడుకున్న కాలీఫ్లవర్, క్యాబేజీ వంటి కూరగాయలను గుర్తించారు. బిర్యానీ, ఇతర ప్రాసెస్డ్ ఫుడ్స్ తయారీలో మోతాదును మించి హానికర రసాయనాలతో కూడిన రంగులను వాడటం, హోటల్ యాజమాన్యంపై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేశారు. అనుమానిక శాంపిళ్లను సేకరించి హైదరాబాద్ లో గల ల్యాబ్ కు పంపడం, నివేదిక ఆధారంగా కల్తీ అని నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని తెలిపారు.

# ఇసుక ర్యాంపునకు అక్రమంగా గ్రావెల్ తరలింపు




అక్షరదర్బార్, వాజేడు: ములుగు జిల్లా వాజేడు మండలంలో గ్రావెల్ మాఫియా రాత్రి పగలు తేడా లేకుండా టిప్పర్లతో రెచ్చిపోతుంది పర్మిషన్ ఉంది అంటూ బుకాయిస్తూ గ్రావెల్ ఇసుక ర్యాంపు అక్రమంగా తోలుతూ పబ్బం గడుపుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్మిషన్ ఉందంటూ బుకాయిస్తున్న గ్రావెల్ మాఫియాకు చెక్ పెట్టే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. పర్మిషన్ లెటర్ అడిగితే ఉన్నతాధికారులను అడగాలని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉంది. ఇకనైనా అధికారులు ఇసుక ర్యాంపులకు సపోర్ట్ చేసేలా కాకుండా ప్రభుత్వ ఆదాయానికి చేకూర్చే విధంగా అధికారులు ఉండాలంటూ మండల ప్రజలు కోరుతున్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915